RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 02 సంచిక 481 శుక్రవారం 04 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana




## మానవ తప్పిదమా నిర్లక్ష్యమా?

పాశమైలారంలో పెను విషాదం  కంపెనీ తీరుపై అనేక ప్రశ్నలు

యజమాన్యం మౌనం వెనుక మతలబు?

స్టాక్ మార్కెట్‌కు సమాచారం, కానీ నష్టాన్ని దాచిపెట్టిన వైనం

తనిఖీలు గాలికొదిలేయడమే కారణమా?

ఆర్డర్ల ఒత్తిడి, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు

సిగాచి కంపెనీ స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయి ఉన్నందున, ఘటన తర్వాత సెబీకి సమాచారం ఇచ్చింది. అయితే, దురదృష్టకరమైన ఘటన జరిగిందని మాత్రమే పేర్కొని, ఎలాంటి కారణాలను వివరించలేదు లేదా ఎంతమంది చనిపోయారో చెప్పలేదు. 90 రోజులపాటు ప్లాంట్ ఉత్పత్తి నిలిపివేస్తున్నట్లు ప్రస్తావించి, ప్లాంట్ పూర్తి ఇన్సూరెన్స్ ఉందని చెబుతూ పెట్టుబడిదారులను ఒప్పించే ప్రయత్నం చేసింది. కంపెనీ షేర్లు గత రెండు రోజుల్లో 11 శాతం నష్టపోయాయి. మేనేజ్‌మెంట్ నిశ్శబ్దంగా ఉండటం వెనుక కారణం, ప్రమాదంలో ఆపరేషన్స్ వ్యవహారాలు చూస్తున్న వ్యక్తి ఉండటమే అని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

**హైదరాబాద్:** హైదరాబాద్ శివారులోని పాశమైలారం పారిశ్రామికవాడలో ఉన్న సిగాచి ఫ్యాక్టరీలో డ్రైయర్ యూనిట్‌లో భారీ పేలుడు సంభవించింది. దీని ప్రభావంతో హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్ కూడా దెబ్బతిన్నది. మూడు అంతస్తుల భవనం పూర్తిగా నేలమట్టం అయింది. ఈ ఘటనలో 40 మంది మరణించగా, 33 మందికి గాయాలయ్యాయి.

**ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమా?**

ఈ ఘటన వెనుక మానవ తప్పిదమే కారణమని బలంగా వినిపిస్తోంది. హెయిర్ హ్యాండ్లింగ్ యూనిట్‌ను తరచుగా తనిఖీ చేయాలి, అయితే ఆర్డర్లు ఎక్కువగా ఉండటంతో తనిఖీలను పక్కన పెట్టారని తెలుస్తోంది. అంతేకాకుండా, తనిఖీ చేయాల్సిన ప్రభుత్వ అధికారులు ప్రతీ నెలా లంచాలు తీసుకుని తనిఖీలు చేయకుండా వదిలేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. అధిక ఉత్పత్తికి ప్రణాళికలు వేయడం కూడా సమస్యలకు దారితీసిందని చెబుతున్నారు.

**కంపెనీ ఓనర్ హైదరాబాద్‌లో ఉన్నారా?**

కంపెనీని స్థాపించిన వ్యక్తి నేవీ

మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

### సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు



వివిధ రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులు నియమించేందుకు సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. బుధవారం జరిగిన సుప్రీం కోర్టు కొలీజియం సమావేశంలో ఏపీ, తెలంగాణ, ఢిల్లీ హైకోర్టుకు కొత్త జడ్జిల నియమించేందుకు సిఫారసు చేయాలని నిర్ణయించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అధ్యక్షతన కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది.



## 19న అఖిలపక్ష సమావేశం

పార్లమెంట్ వ్యవహారాలపై చర్చ

పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

## ఢిల్లీ సర్కార్ యూటర్న్

### ఇది ప్రజల విజయం: ఆప్

పాత వాహనాదారులకు ఊరట  ఇంధనం నిషేధంపై ఢిల్లీ వెనకడుగు



దేశ రాజధానిలోని పాత వాహనదారులకు ఢిల్లీ సర్కార్ భారీ ఊరటను ఇచ్చింది. కాలం చెల్లిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిషేధించాలని తీసుకున్న నిర్ణయంపై ఢిల్లీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఈ వ్యవస్థ ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యమని, సాంకేతికంగా సవాళ్లు ఎదురవుతున్నాయని పేర్కొంది. ఇటీవల ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతూ కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్‌కు లేఖ రాసింది.



## యశోద ఆసుపత్రికి కేసీఆర్

వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వచ్చిన గులాబి బాస్

ఆరోగ్య పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా

కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై బులిటెన్ రిలీజ్

## ఆనందం ఆవిరి !

ఆశలు రేపి, అగచాట్లు పాలు  గతంలో లబ్ధిపొందారనే సాకుతో రద్దు

కూల్చివేతల తర్వాత అధికారులు షాక్  కరీంనగర్‌లో బాధితుల ఆవేదన

ఆందోళనలో వేలాది కుటుంబాలు

**కరీంనగర్, జూలై 3:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పథకం లబ్ధిదారులకు ఊహించని షాక్‌ను ఇస్తోంది. మొదటి దశలో ఇళ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్ కాపీలు కూడా అందించిన తర్వాత, అనూహ్యంగా కొందరు లబ్ధిదారులు గతంలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందారని గుర్తించి అధికారులు వారి ఇళ్లను రద్దు చేస్తున్నారు. దీంతో ఉన్న ఇంటిని కూల్చుకొని, కొత్త ఇంటి నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.

**అర్హుల ఎంపికలో అడుగడుగునా లోపాలు?**

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల హామీలో భాగంగా రాష్ట్రంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించింది.



ఈ పథకం కింద, మొదటి దశలో సొంత స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ప్రొసీడింగ్ కాపీలు కూడా అందించారు. లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఇంటి నిర్మాణం ప్రారంభించి పనుల్లో బిజీగా ఉండగా, అధికారులు వారికి ఊహించని విధంగా

మిగతా 2లో



## పెట్టుబడుల ఆకర్షణలో ముందడుగు

అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయి

కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి భారత్ ఫ్యూచర్ సిటీని అందిస్తోంది

హైదరాబాద్‌లో మలబార్ యూనిట్ ప్రారంభించిన సీఎం రేవంత్


**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఫ్యూచర్ సిటీని అందిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అభివృద్ధిలో తెలంగాణ, తమిళనాడు, కేరళ పోటీపడుతున్నాయని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరంలో ఇండస్ట్రియల్ పార్కులో 'మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ' తయారీ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ అభివృద్ధి, పరిశ్రమలు, పెట్టుబడుల అంశాలపై మాట్లాడారు. పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుందని రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరానికి దేశంలో

మిగతా 2లో

## గ్రూప్ -1 పిటిషన్లపై విచారణ

టీజీపీఎస్సీ తరపున వాదనలు వినిపించిన ఎస్. నిరంజన్‌రెడ్డి

మెయిన్స్ మూల్యాంకనం పారదర్శకంగా జరిగిందని వెల్లడి



గ్రూప్-1 మెయిన్స్ పత్రాలను గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మోడరేషన్ విధానంలో మూల్యాంకనం చేశామని, తెలుగు భాషలో జవాబు రాసిన అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్షలేదని టీజీపీఎస్సీ తరపు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు.

## మావాళ్లు ఎక్కడున్నారు

### సిగాచి వద్ద కుటుంబ సభ్యుల ఆందోళన



## పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణ ముందడుగు

మరే నగరంతోనూ పోటీ లేదన్నారు. ప్రపంచ నగరాలతోనే పోటీ అని సీఎం అభివర్ణించారు. రానున్న 100 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని విజన్-2047 ప్రణాళికను రూపొందించుకున్నామన్నారు. హైదరాబాద్? నగర అభివృద్ధి కోసం దేశ, విదేశాలకు చెందిన కన్సల్టెంట్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. పెట్టుబడిదారులకు రక్షణ కల్పించి వారి వ్యాపారం లాభాల్లో సాగేలా సహకరిస్తున్నామని రేవంత్ రెడ్డి వివరించారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణలో తయారీ రంగం(మాన్యుఫ్యాక్చరింగ్) అభివృద్ధి ఎక్కువగా ఉందని 9 శాతానికి పైగా వృద్ధి సాధిస్తోందని వివరించారు. గ్రీన్ ఇండస్ట్రియల్, నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2025ను ప్రభుత్వం ఆమోదించిందని శ్రీధర్?బాబు వివరించారు. రాష్ట్రంలో కొత్త ఇండస్ట్రీల ఏర్పాటుకు 4,200 దరఖాస్తులు వచ్చాయని వచ్చాయని మంత్రి వెల్లడించారు. 15 రోజుల్లోనే 98 శాతం దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని శ్రీధర్‌బాబు తెలిపారు. సింగిల్ విండో విధానంలో పారదర్శకంగా, వేగంగా అనుమతులు ఇస్తున్నామని చెప్పారు.

## జులై 19న అఖిలపక్ష సమావేశం

**ఢిల్లీ:** వర్షాకాల పార్లమెంట్ సెషన్ నేపథ్యంలో జులై 19న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృష్ట్యా ఆగస్టు 13, 14 తేదీల్లో సమావేశాలు జరగవని కిరణ్ రిజిజు తెలిపారు.

## ఉత్తరాంధ్రకు నీరందిస్తాం

విజయవాడ: విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసిం హామూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఈలు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. వైఎస్సార్సీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పట్టించుకోలేదని నిమ్మల ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రజలకు సాగు, తాగు నీరందించే లక్ష్యంతో పెండింగ్ ప్రాజెక్టులను గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి తెలిపారు. 90 శాతం పనులు పూర్తైన వంశధార స్టేజ్-2, ఫేజ్-2, తోటపల్లి బ్యారేజ్ పనులను గత ప్రభుత్వం గాలికొదిలేసిందని మంత్రి మండిపడ్డారు. వంశధార - నాగావళి, చంపావతి - నాగావళి అనుసంధానం బ్యాలెన్స్ పనులపై సమీక్షించారు. హిరమండలం లిఫ్ట్, మద్దువలస స్టేజ్-2, జంఝావతి రిజర్వాయర్ పనులు వేగవంతంపై చర్చించారు. జైకా నిధులతో నత్తనడకన సాగుతూ నిలిచిపోయిన ఆంధ్ర రిజర్వాయర్, రైవాడ, పెద్దంకలం, పెద్దగడ్డ, వట్టిగెడ్డ పూర్తి చేయడానికి ఉన్న అవాంతరాలపై చర్చించారు.

## యశోద ఆసుపత్రికి వచ్చిన కేసీఆర్

హైదరాబాద్: తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఇవాళ యశోద ఆసుపత్రికి వెళ్లారు. ఆయన వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమారుడు కేటీఆర్? వచ్చారు. ఆ పార్టీనేతలు హరీశ్‌రావు, సంతోష్ కుమార్ కూడా వెళ్లారు. కేసీఆర్‌కు యశోద ఆసుపత్రి డాక్టర్లు వైద్య పరీక్షలు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం కేసీఆర్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. కాగా అప్పుడు జనరల్ చెకప్‌లో భాగంగానే ఆసుపత్రిని సందర్శించారు. తాజాగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై యశోద ఆసుపత్రి వైద్యులు బులిటెన్ విడుదల చేశారు. కేసీఆర్ నీరసంగా ఉండటంతో ఈ సాయంత్రం ఆసుపత్రిలో చేరారని తెలిపారు. ఆయన శరీరంలో బ్లడ్ షుగర్ అధికంగా, సోడియం మోతాదు తక్కువగా ఉన్నట్లు ప్రాథమిక పరీక్షల్లో వెల్లడైందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పేర్కొన్నారు.

## మావాళ్లు ఎక్కడున్నారో చెప్పండి

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో బాధిత కుటుంబాల వేదన వర్ణనాతీతంగా మారింది. ఓవైపు ప్రభుత్వం సహాయ చర్యలు ముమ్మరంగా చేపడుతున్నామని చెబుతుండగా బాధిత కుటుంబాలు మాత్రం పనుల్లో వేగం లేదని ఆరోపిస్తున్నారు. తమ వాళ్లు ఉన్నారో, లేదో తెలియక ఆందోళన చెందుతున్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదం పొట్ట కూటికోసం పనికెళ్లిన కార్మికుల జీవితాల్ని ఆగం చేసింది. ప్రమాదం జరిగి నాలుగురోజులైనా ఇప్పటికీ కొంత మంది ఆచూకీ లభించకపోవడంతో బాధిత కుటుంబాల వేదన వర్ణనాతీతంగా మారింది. తమ వాళ్లు బతికున్నారో? లేదో తెలియడం లేదని వారి ఆచూకీ చెప్పాలంటూ బాధిత కుటుంబీకులు డిమాండ్ చేసున్నారు. నాలుగు రోజుల నుంచి పరిశ్రమ వద్దే పడిగాపులు కాస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారంటూ కన్నీరు మున్నీరవుతున్నారు. పరిశ్రమలో చెత్త తొలగించి సహాయక చర్యలు పూర్తి చేయకుండా తాత్సారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా లాంటి వ్యవస్థలున్నా ఎందుకు ఆలస్యం అవుతుందంటూ అధికారులను నిలదీస్తున్నారు. తన కుమారుడు జస్టిన్ వివరాలు చెప్పాలంటూ ఓ వ్యక్తి రాయితో తల పగలగొట్టుకున్నారు. వెంటనే స్పందించిన అధికారులు ఆ వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించారు. ప్రమాదంలో గాయపడి పటాన్‌చెరులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 9 మంది కార్మికుల ఆరోగ్యం బాగానే ఉందని అధికారులు తెలిపారు. బిహార్ రాష్ట్రానికి చెందిన కొంతమంది కార్మికులు వివిధ ఆస్పత్రిలో చికిత్స పొందడంతో బిహార్ అధికారుల బృందం వచ్చి క్షతగాత్రులను, చనిపోయిన కార్మికుల వివరాలు తెలుసుకున్నారు. ఇంకా కొంతమంది కార్మికులు కనిపించడం లేదని వారి కుటుంబ సభ్యులు ఫోటోలు పట్టుకుని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతుంటే డీఎన్ఏ ఫలితాల కోసం మరి కొంతమంది ఎదురుచూస్తున్నారు.పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమ వద్ద శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. అధికారులు గుర్తించిన 3 ఎకరాల స్థలంలో పరిశ్రమ శిథిలాలను లారీలో తీసుకువచ్చి డంప్ చేస్తున్నారు. వీటిలో కార్మికులకు చెందిన వస్తువులు లభ్యం కావడంతో అధికారులు వాటిని ప్రత్యేకంగా భద్రపరుస్తున్నారు.

## మానవ తప్పిదమా? నిర్లక్ష్యమా?

అధికారి. ఆయన నార్త్ ఇండియాకు చెందినవారు. రిటైర్‌మెంట్ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారా లేదా అనేది స్పష్టంగా లేదు. కంపెనీ వ్యవహారాలను ఒక వ్యక్తికి అప్పగించారని, ఘటనకు ముందు అతడు ఫ్యాక్టరీకి వచ్చినట్లు సమాచారం.

**ఘటన జరిగి మూడు రోజులైనా ఎందుకు స్పందించలేదు?**

ఈ ఘటన జరిగి మూడు రోజులు గడిచినా, కంపెనీ యాజమాన్యం మరియు డైరెక్టర్లు రబీంద్ర ప్రసాద్ సిన్హా (ఛైర్మన్), అమిత్ రాజ్ సిన్హా (సీఈఓ) ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇది ప్రజలలో చాలా ప్రశ్నలను లేవనెత్తుతోంది. అయితే, తాజాగా కంపెనీ స్పందించి, 40 మంది మరణించారని, 33 మందికి గాయాలయ్యాయని తెలిపింది. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వనున్నట్లు కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ తెలిపారు.

**కంపెనీ కార్యకలాపాలు**

సిగాచి ఫ్యాక్టరీలో ఫార్మా కంపెనీలకు కీలకమైన మైక్రో క్రిస్టల్ సెల్యూలోస్ తయారు చేస్తారు. ఇది చెట్ల నుంచి తీసిన వాటితో తయారుచేసే తెల్లటి పొడి, మనం తీసుకునే టాబ్లెట్ల చుట్టూ ఉండే తెల్లటి పొడి ఇదే. గత రెండేళ్లుగా ఈ కంపెనీకి దేశ, విదేశాల నుంచి భారీగా ఆర్డర్లు వచ్చాయి. ఈ కంపెనీ కార్యకలాపాలు 62 దేశాలతో కొనసాగుతున్నాయి. గుజరాత్‌లో ఈ కంపెనీకి రెండు యూనిట్లు ఉన్నాయి. హైదరాబాద్ యూనిట్ సామర్థ్యం 6400 మెట్రిక్ టన్నులు అని అంటున్నారు

## ఆనందం ఆవిరి,

"మీరు అర్హులు కారు" అంటూ ఇళ్లను రద్దు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో సుమారు 11 మందికి ఇలానే బిల్లులు రావని చెప్పడంతో బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. "ఇళ్లు వచ్చిందని చెప్పి, ఉన్న గూడును కూల్చేసుకున్నాము. ఇప్పుడు ఇలా క్యాన్సిల్ చేయడం ఏంటి? ఇప్పుడు మేం ఎక్కడికి వెళ్లాలి?" అంటూ వారు కన్నీటి పర్యంతమవుతున్నారు.

రద్దుకు గల కారణాలు, అధికారుల వివరణ

ఇళ్ల రద్దుకు ప్రధాన కారణాలను అధికారులు ఇలా వివరిస్తున్నారు:

గతంలో లబ్ధి పొందినవారు: కొంతమంది లబ్ధిదారులు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో లేదా ఇతర పథకాల కింద ఇళ్లు పొందారని గుర్తించారు. గతంలో లబ్ధి పొందిన వారికి మళ్లీ ఇళ్లు ఇవ్వడం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

నిర్మాణంలో జాప్యం/అసంపూర్ణత: మరికొందరు లబ్ధిదారులు ప్రభుత్వం తక్కువ ధరకు అందించిన సిమెంట్ తీసుకున్నా ఇళ్లను నిర్మించుకోలేదని, ఇంకొందరు సగంలోనే ఇంటి నిర్మాణం వదిలేసినట్లుగా గుర్తించారు.

అధికార లాగిన్ సమస్యలు: "కొన్నిచోట్ల అధికారుల లాగిన్‌తో ప్రొసీడింగ్స్ వస్తున్నాయి. ఆ తర్వాత క్షేత్ర స్థాయి పరిశీలనలో వారు అనర్హులని తేలుతుంది" అని హౌసింగ్ కార్పొరేషన్ సీఈ తెలిపారు. గతంలో పునాది వరకు నిర్మించుకుని వదిలేసిన వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

విస్తృత ప్రభావం: వేల సంఖ్యలో రద్దవుతున్న ఇళ్లు

హైదరాబాద్ మినహా మిగతా 32 జిల్లాల్లో సుమారు 3.71 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఇప్పటికే 2.40 లక్షల మందికి ప్రొసీడింగ్ కాపీలు అందించారు. వీటిలో 1.10 లక్షల ఇళ్లను గ్రౌండింగ్ కూడా చేశారు. తీరా ఇప్పుడు చూస్తే, ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారుల్లో దాదాపు 10 శాతం మంది గతంలోనే ఇళ్లు పొంది అనర్హులుగా మారారని అధికారులు గుర్తించారు. మరికొందరు తక్కువ ధరకే వస్తున్న సిమెంట్, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం అందించిన నగదు తీసుకున్నప్పటికీ, నిర్మాణం పూర్తి చేయని వారూ ఉన్నారు.

"తాము అన్ని విధాలా ఇందిరమ్మ ఇళ్లు పొందడానికి అర్హులమని పరిశీలించిన తర్వాతే కదా ఇళ్లను మంజూరు చేశారు. తీరా ఉన్న ఇంటిని కూలగొట్టి, కొత్త ఇంటి నిర్మాణం చేపట్టాక మీరు అర్హులు కారు అని చెప్పడం ఏంటి?" అంటూ లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఈ నిర్ణయం వేలాది పేద కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. ఈ పరిణామాలు పథకం అమలు తీరుపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. అధికారులు క్షేత్రస్థాయిలో సరైన పరిశీలన చేయకుండానే ఇళ్లను మంజూరు చేశారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## తెలుగు రాష్ట్రాలకు కొత్త జడ్జిలు

ఢిల్లీ: వివిధ రాష్ట్రాల హైకోర్టులకు న్యాయమూర్తులు నియమించేందుకు సుప్రీం కోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. బుధవారం జరిగిన సుప్రీం కోర్టు కొలీజియం సమావేశంలో ఏపీ, తెలంగాణ, ఢిల్లీ హైకోర్టుకు కొత్త జడ్జిల నియమించేందుకు సిఫారసు చేయాలని నిర్ణయించింది. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అధ్యక్షతన కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది.తెలంగాణ హైకోర్టుకు నలుగురు జడ్జిలు గౌస్‌మీరా మొహిద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, జీ ప్రవీణ్ కుమార్, అలాగే ఏపీ హైకోర్టు జడ్జిగా జి. తుహిన్ కుమార్ నియామకానికి కొలీజియం సిఫారసు చేసింది. ఢిల్లీ హైకోర్టుకు ముగ్గురు జడ్జిలు శైల్ జైన్, మధు జైన్, వినోద్ కుమార్ పేర్లను ఆమోదించింది.పంజాబ్-హర్యానా హైకోర్టుకు 10 మంది జ్యుడీషియల్ అధికారులను న్యాయమూర్తులుగా నియమించేందుకు కూడా కొలీజియం ఆమోదం తెలిపింది. వీరేందర్ అగర్వాల్, మన్దీప్ పన్ను, పరమోద్ గోయల్, శాలిని సింగ్ నాగ్‌పాల్, అమరీందర్ సింగ్ గ్రెవాల్, సుభాస్ మెహ్లా, సూర్య ప్రతాప్ సింగ్, రూపిందర్జిత్ చహల్, అరాధనా సాహ్ని, యశ్వీర్ సింగ్ రాథోడ్ ఉన్నారు. రాజస్థాన్ హైకోర్టుకు న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్, న్యాయ అధికారిగా విక్రమ్ నాథ్‌ను పేర్లను ఆమోదించింది.

అలాగే జస్టిస్ బిశ్వదీప్ భట్టాచార్యను మేఘాలయ హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా నియమించింది. గౌహతి హైకోర్టుకు నలుగురు, మధ్యప్రదేశ్?కు ఐదుగురు, పట్నా హైకోర్టుకు ఇద్దు న్యాయవాదులను నియమించేందుకు కొలీజియం ఆమోదించింది.

## ఢిల్లీ సర్కార్ యూటర్న్

ఢిల్లీ: దేశ రాజధానిలోని పాత వాహనదారులకు ఢీల్లీ సర్కార్ భారీ ఊరటను ఇచ్చింది. కాలం చెల్లిన వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిషేధించాలని తీసుకున్న నిర్ణయంపై ఢిల్లీ సర్కార్ వెనక్కి తగ్గింది. ఈ వ్యవస్థ ప్రస్తుత పరిస్థితుల్లో అసాధ్యమని, సాంకేతికంగా సవాళ్లు ఎదురవుతున్నాయని పేర్కొంది. ఇటీవల ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతూ కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్‌కు లేఖ రాసింది. మరోవైపు ఈ నిర్ణయంపై స్పందిస్తూ ఢిల్లీ సర్కార్‌పై ప్రజల విజయమని అమ్ అద్మీ పార్టీ పేర్కొంది.కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం నిలిపివేసే ఆదేశాల అమలును తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నామని లేఖలో ఢిల్లీ పర్యావరణశాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా పేర్కొన్నారు. ఢిల్లీ వ్యాప్తంగా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్?పీఆర్) వ్యవస్థ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చేవరకు దీన్ని నిలిపివేయాలని తెలిపారు. వాయు నాణ్యతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

ప్రజల ఒత్తిడితోనే ఇంధనం నిషేధం ఢిల్లీ సర్కార్ వెనక్కి తగ్గిందని ఢిల్లీ ఆప్ అధ్యక్షుడు సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. ఢిల్లీ ప్రజలకు అభినందనలు. పాత వాహనాలన స్వాధీనం చేసుకోవాలన్న నిరంకుశ ఆదేశాన్ని బీజేపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. కోర్టు ఆదేశాన్ని ఓ సాకుగా ఢిల్లీ సర్కార్? ఉపయోగిస్తోంది. ప్రజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొంతెత్తినప్పుడు ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది' అని సౌరభ్ ఓ వీడియో సందేశంలో అన్నారు.దేశ రాజధానిలో ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చర్యలను చేపట్టింది. కాలం చెల్లిన వాహనాలకు బంకుల్లో ఇంధనం పోయకూడదని నిర్ణయించింది. 10 ఏళ్లు పైబడిన డీజిల్, 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలకు బంకుల్లో ఇంధనం నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం జులై 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. దీంతో పునరాలోచనలో పడిన ఢిల్లీ సర్కార్, కొత్త విధానాన్ని తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# గ్రూప్ -1 పిటిషన్లపై విచారణ

గ్రూప్-1 మెయిన్స్ పత్రాలను గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మోడరేషన్ విధానంలో మూల్యాంకనం చేశామని, తెలుగు భాషలో జవాబు రాసిన అభ్యర్థుల పట్ల ఎలాంటి వివక్షలేదని టీజీపీఎస్సీ తరఫు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. మూల్యాంకనం చేసిన ఎవాల్యుయేటర్స్‌కు టీజీపీఎస్సీ నిపుణుల కమిటీ ఆధ్వర్యంలో పలు అంశాలపై ఓరియేంటేషన్ ఇవ్వడంతో పాటు రిహార్సల్ కూడా చేయించారని, ఆ తర్వాతే మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేశారన్నారు. పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలో ఎలాంటి తేడా లేదని, నామినల్ రోల్స్, అభ్యర్థుల వేలిముద్రల ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడించామని నిరంజన్ రెడ్డి వాదించారు.కోఠిలోని ఓ కేంద్రంలో పరీక్ష రాసిన ఎక్కువ మంది ఎంపికయ్యారనేది అవాస్తమని, పరీక్షా కేంద్రాల్లో ఎంపికైన అభ్యర్థుల శాతాన్ని పరిశీలిస్తే ఇతర కేంద్రాల్లో అంతకంటే ఎక్కువ శాతమే ఎంపికయ్యారన్నారు. మహిళా విశ్వవిద్యాలయంలో కేవలం మహిళలకే కేటాయించారని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు తప్పుపడుతున్నారని, యూపీపీఎస్సీ పరీక్ష సందర్భంగా ఆ కేంద్రాల్లో పరీక్ష రాసిన పురుషులు మూత్రశాలల వద్ద పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనే టీజీపీఎస్సీ ఆ నిర్ణయం తీసుకుందన్నారు. పక్క పక్కనే కూర్చొని పరీక్ష రాసిన అభ్యర్థులకు ఒకే మార్కులొచ్చాయని ఆరోపిస్తున్నారని, కానీ ఆ ఇద్దరు అభ్యర్థులకు సబ్జెక్టుల వారీగా వచ్చిన మార్కులలో తేడా ఉన్న విషయాన్ని గమనించాలని నిరంజన్ రెడ్డి వాదించారు. గ్రూప్-1కు ఎంపికైన తెలుగు మీడియం అభ్యర్థులు 9.95శాతం ఇంగ్లిష్ మీడియం అభ్యర్థులు 89.88శాతం, ఉర్దు మీడియం అభ్యర్థులు 0.1శాతం ఎంపికయ్యారని, ఇంగ్లిష్ మీడియం అభ్యర్థులు ప్రతిభ కనబర్చడంతో ఎక్కువ మంది ఎంపికయ్యారని నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు.ఏపీలో రెండేళ్ల క్రితం నిర్వహించిన ఏపీపీఎస్సీ పరీక్షల్లోనూ ఇంగ్లిష్ మీడియం అభ్యర్థులే ఎక్కువగా ఎంపికయ్యారని, టీజీపీఎస్సీకి తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థుల పట్ల ఎలాంటి వివిక్ష లేదన్నారు. తెలుగు మీడియం అభ్యర్థులకు సరైన మార్కులు వేయలేదని



పిటీషనర్ల న్యాయవాదులు వాదిస్తున్నారని న్యాయమూర్తి ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ చరిత్రకు సంబంధించి అభ్యర్థులు రాసే జవాబుకు మార్కులు ఎన్ని వేయాలని ఎలా నిర్ణయించారని టీజీపీఎస్సీ న్యాయవాదిని ప్రశ్నించారు. ఏయే అంశాలను రాస్తే మార్కులు ఎన్ని వేయాలని ఎవాల్యుయేటర్‌కు ఏమైనా మార్గదర్శకాలున్నాయా అని ప్రశ్నించారు. టీజీపీఎస్సీ నుంచి వివరాలు తీసుకొని సీల్డ్ కవర్‌లో సమర్పిస్తామని సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు.టీజీపీఎస్సీ వాదనలపై ప్రతివాదనలు వినిపిస్తామని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. కోర్టు విలువైన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని ఒకే అంశాన్ని మళ్లీ మళ్లీ చెప్పకుండా త్వరగా వాదనలు ముగించాలని న్యాయమూర్తి సూచించారు. గ్రూప్-1 పిటీషన్లపై సోమవారం వాదనలు ముగించాలని, ఒకవేళ పూర్తికాకపోతే రాతపూర్వక వాదనలు సమర్పించాలని పిటీషనర్ల తరఫు న్యాయవాదులను హైకోర్టు ఆదేశిస్తూ తదుపరి విచారణను శుక్రవారం వాయిదా వేసింది. గ్రూప్-1 నియామకాలపై ఉన్న స్టేను ఎత్తేయాలని దాఖలైన ఇంప్లీడ్ పిటీషన్లపై సీనియర్ న్యాయవాది దేశాయ్ ప్రకాష్ రెడ్డి రేపు వాదనలు వినిపించనున్నారు.

# యూనిఫాం ఏది సార్ ?....



## -నేటికీ చేరని దుస్తులు..

## -విద్యార్థుల ఆందోళన

శ్రీకాకుళంజిల్లా//ఆమదాలవలన ప్రజా ప్రతినిధి:జూన్ 12 :నేటి నుంచి బడులు తెరేస్తున్నారు. కానీ నేటికీ సరుబుజ్జిలి మండలం లో ఏ పాఠశాల విద్యార్థికి యూనిఫారాలు అందలేదు. యూనిఫాం క్లాత్ వచ్చి బయట కుట్టించడానికి కనీసం పక్షం రోజులు పైనే పడు తుంది. స్కూల్ తెరిచే నాటికి కుట్టించిన యూనిఫారాలు అందించాల్సిన అధికారులు కనీసం క్లాత్ కూడా అందించక పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తోంది. జిల్లాలోని 1 నుంచి పది వరకూ విద్యార్థులకు ఇవ్వాల్సిన టెక్ట్స్ బుక్స్ కూడా సగమే చేరుకున్నాయి. దీంతీ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత ప్రభుత్వం విద్యార్థులకు అందించాల్సిన విద్యా సామగ్రి కంటే ఎన్నికలపై దృష్టి పెట్టడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎప్పుడు కుట్టించాలి గతంలో టీడీపీ హయాంలో విద్యార్థుల యూనిఫారాలు ఏజన్సీలకు అప్పగించి క్లాసుల వారీగా సైజులను బట్టి కుట్టించి స్కూల్ తెరిచేనాటికి టెక్ట్స్ బుక్స్‌తో పాటు అందించేవారు. తరువాత ఆ ఏజన్సీల నిర్వహణలో క్లాత్ క్వాలిటీ ఉండటం లేదని కుట్టు సరిగా ఉండటం లేదని విమర్శలు రావడంతో స్కూల్స్ ఖాతాలకు సొమ్ములు వేసి హెచ్ఎంలే బాధ్యతగా తమ పాఠశాలల విద్యార్థులకు క్లాత్ కొని కుట్టించే బాధ్యత అప్పగించారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వమే క్లాత్ కొనుగోలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు క్లాత్ అందిస్తూ వస్తున్నది . కుట్టించుకునేందుకు సొమ్ము తల్లిదండ్రుల ఖాతాలకు వేసే వారు. కానీ నేటికీ ఆ క్లాత్ విద్యార్థుల తల్లిదండ్రులకు చేరలేదు. నేటి నుంచి పాఠశాలలు తెరుచుకుం టుండడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.

# పేకాట రాయుళ్ల అరెస్టు



శ్రీకాకుళం//జిల్లా ఆమదాలవలస ప్రజాప్రతినిధి:సరుబుజ్జిలి మండలం పరిధిలోని షలాంత్రి గ్రామం లో పొడి చెత్తా తడి చెత్తా కేంద్రంలో ఆరు గురు పేకాట ఆడుతున్న సమాచారం మేరకు గురువారం పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్, పోలీసులు దాడి చేశారు. పక్కా సమాచారం మేరకు దాడి చేసి, సరుబుజ్జిలి మండలం చెందిన షలాంత్రి గ్రామం చెందిన రాజు అప్పలనాయుడు సింహాచలం పున్నయ్య ఎర్రయ్య అప్పన్న ఆదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ తరలించారు. వారి వద్ద నుంచి రూ4570 నగదు, సెల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై బి హైమావతి తెలిపారు.

# టిక్..... టిక్...... టిక్

-సరియైన వైద్య,సేవలు లెని కారణంగా ప్రజలు ఇబ్బందలకు గురి..
-రోగి రిజిస్ట్రేషన్ చేసుకునే బ్లాక్ లలో ఆపరేటర్లు మొబైల్ లో నిమగ్నమై...
-డాక్టర్ లు డ్యూటీలో ఉండి,రోగుల పట్ల కర్తవ్యంగా మెలగాలని ప్రజలు కోరుకుంటున్నారు..




మనప్రజాప్రతినిధి//సంగారెడ్డి జిల్లా:జహీరాబాద్ లో గల ఏరియా అస్పత్రి లో నిత్యం వందల మంది వైద్యం కొరకు వస్తుంటారు.అక్కడ సరియైన వైద్య సేవలు లెని కారణంగా ప్రజలు ఇబ్బందలకు గురి అవుతున్నారు.కొద్దిపాటి వర్షానికి రూఫ్ నుండి నీళ్లు కారుతూ ఉండడం వల్ల బకెట్ లు పెట్టి సర్దుకుంటున్నారు.అనారోగ్యం కారణంగా వచ్చే వాళ్లకు సరియైన సదుపాయాలు లేక వచ్చిన వాళ్ళు ఎక్కడ చూపించుకోవాలో తెలపడానికి రిసెప్షన్ లాంటిది కూడా లేకపోవడం కాస్త ఇబ్బంది కలిగే విషయం.రోగి రిజిస్ట్రేషన్ చేసుకునే బ్లాక్ లలో ఆపరేటర్లు మొబైల్ లో నిమగ్నమై సరిగ్గా పట్టించుకోవడంలేదు.ఆసుపత్రి ఆవరణలో కూడా పరిశుభ్రత పాటించకుండా ఉండడం చేత ఎలుకలు తిరుగుతున్నాయి.కాబట్టి ఆసుపత్రి చుట్టుపక్కల వాతావరణం ను పరిశుభ్రం చేసి,సామాన్యులకు అర్థమైయ్యే విధంగా తెలుగులో సూచించే బోర్డులు ఏర్పాటు చేసి,ప్రతి డాక్టర్ లు డ్యూటీలో ఉండి,రోగుల పట్ల కర్తవ్యంగా మెలగాలని అప్పుడే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులపట్ల నమ్మకం కలిగి లక్షల్లో నష్ట పోకుండా ఉంటారని మా ఆకాంక్ష



# ఉపాధి కూలీలకు కనీస వేతనం 300 ఇవ్వాలి

మనప్రజాప్రతినిధి//ఏర్పేడు మండలం :శ్రామికులకు వేతనం 300 రూపాయలు గిట్టుబాటు అయ్యేటట్లు పనులు చేయించాలి-పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని పల్లమాల పంచాయతీ లోని చెరువు లో జరుగుతున్న పూడిక తీత, కట్ట బలోపేతం పనులను పరిశీలించి, ఉపాధి హామీ శ్రామికులతో పథక సంచాలకులు మాట్లాడుతూ 10 మంది శ్రామికులు ఒక గ్రూప్ గా ఏర్పడి 3గురు శ్రామికులు గడ్డపార పని,3గురు శ్రామికులు పార తో బుట్ట గిన్నెలు కు మట్టి పోస్తూ, 4గురు శ్రామికులు బుట్ట గిన్నెలులో మట్టి ని మోస్తూ రోజూ వారి కొలతలు ప్రకారం పని చేసి 300 రూపాయలు రోజువారీ వేతనం పొందుతూ, వారానికి 1800 రూపాయలు, 100 రోజులు కి 30000 వేల రూపాయలు ఒక ఆర్థిక సంవత్సరం లో వేతనం లూ పొంది కుటుంబం ఆర్థిక స్థితి గతులు మెరుగు పరచుకోవాలని పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్ తెలియజేసారు. అనంతరం ఆది లక్ష్మమ్మ ఇంటి వద్ద వర్మీ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి, ప్రతీ ఇంటి వద్ద వర్మీ కంపోస్ట్ పిట్ లూ త్రవ్వుకోవాలని తెలియజేసారు.రైతుల పొలాల్లో ఫారం పాండ్ లూ త్రవ్వ కోవాలి అదేవిధంగా రైతులు బోర్లూ, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాల్లో ఫారం ఫాండ్ లూ తవ్వి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు.రైతులకు ఇస్తున్న పళ్ళ, పూల తోటల వివరాలు నిమ్మ చెట్లు, జీడి మామిడి, మామిడి, బత్తాయి,, నాటు జామ తైవాన్ జామ,సపోటా కొబ్బరి,సీతాఫలం,దానిమ్మ జామున్ నేరేడు, చింత, ఆపిల్ బేర్, డ్రాగన్ ఫ్రూట్, గులాబీ రోజా పూల చెట్లు,మల్లెలు మునగ తోట వంటి పండ్ల, పూల తోటలను ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపడితే సస్య రక్షణ కు, అంతర పంటల పెంపకం నకు, ఎరువులు ఖర్చు, సాగు ఖర్చు, వాచ్ అండ్ వార్డ్, మెటీరియల్ బిల్లులు క్రింద మూడు సంవత్సరాలూ పాటు ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పెంపకం చేపట్టినందుకు ఆర్థిక ప్రయోజనం లూ కలిపించడం జరుగుతుంది, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవలసినదిగా పథక సంచాలకులు సి.విశ్రీనివాస ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీమతి యం. వెంకటరత్నమ్మ, పల్లమాల పంచాయతీ సెక్రటరీ జె. జలశ్రీ, అధనపు కార్యక్రమాధికారి అవిలాల దేవరి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ శ్రీ భానుశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ మధుసూదన్, ఫీల్డ్ అసిస్టెంట్ పి. భారతి,రవి, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.



# తప్పుడు వార్తలు ప్రచురించడం తగదు

శ్రీకాకుళం జిల్లా//ఆమదాలవలసప్రజా ప్రతినిధి:టీడీపీ మండల మహిళా అధ్యక్షులు - పెదాడ మనమ్మ. సరుబుజ్జిలి మండల మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ ఈ. సి. రమాదేవి పలుగ్రామాలలో పల్లె పండుగలో భాగంగా పశువుల త్రాగునీరు కొరతను అదిగమించటానికి ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను పరిశీలించారు. ఇందులో భాగంగా బప్పడాం పంచాయతీని సందర్శించారు. గ్రామంలో నీటి తోట్టేలో పశు వులు మంచినీటిని సేవించటాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. ప్రతీ గ్రామాలలోన తప్పినిసరిగా తోట్టెలలో నిరువుండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ మహిళా అధ్యక్షులు పెడదా మనమ్మ మాట్లాడుతూ నేటి యువత గోసంరక్షణ ఒక బాధ్యతగా తీసుకోవాలని సంప్రదాయ భారతీయ సంస్కృతికి ప్రతీకలు ఈ గోమాతలని, అందువలనే భారతీయులు నేటికీ గోమాతని ఆరాధిస్తున్నారని అన్నారు. కొందరు తెలిసి తెలియని మిడిమిడి పరిజ్ఞానంతో తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నారని, వాస్తవాలు తెలుసుకొని, విశ్లేషణ చేసి ఏ విషయం పైన అయినా కదనాలు ప్రచురించాలని అన్నారు.



# కూటమి ప్రభుత్వం రాకతో గ్రామలో పండుగ



-గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తీసి విధి లైట్లు వేయడం గురించి

-సి.పి.ఎం. పార్టీ మరి ముచ్చాల గ్రామ కమీటి సమర్పించు మెమోరాండం.

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండల కేంద్రంలోని మరి ముచ్చాల, గ్రామంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ చెత్తను సేకరించకపోవడంతో గ్రామంలోని అన్ని వార్డులలో చెత్త పేరుకుపోయింది వర్షాకాలం కావడంతో చెత్త ఎక్కువగా ఉండటం వలన ఈగలు దోమలు ఇతర క్రిమి కీటకాలు విపరీతంగా ఉంటున్నాయి దానితో గ్రామంలోని ప్రజలకు అంటూ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నది గ్రామంలో వెంటనే చెత్త ట్రాక్టర్ నడిపి చెత్తను తీసుకుపోవాలి. గ్రామంలో చాలా వార్డులలో



వీధిలైట్లు వెలగడం లేదు అసలే వర్షాకాలం కావడంతో గడ్డి పెరిగి విష సర్పాలు తిరిగే ప్రమాదం ఉన్నది రాత్రిపూట ప్రజలు బయటకు రావాలన్న ఎక్కడ ఏది ఉన్నదో తెలియక భయాందోళనలతో రాత్రిపూట ఏదైనా పని ఉంటే బయటకు రావడం జరుగుతుంది కావున గ్రామంలోని అన్ని వార్డులలో వీధిలైట్లు వేసి, గ్రామములో పేరుకుపోయిన చెత్తను వెంటనే తీసివేసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సిపిఎం పార్టీ గ్రామ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.ఈ కార్యక్రమంలో బద్దిపడగ కృష్ణారెడ్డి, బి.సురేందర్ రెడ్డి, జే.సత్తయ్య ఎస్ బాలయ్య, పి బాలరాజు, పి దుర్గయ్య , ఎం మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, బి సత్తయ్య, పాల్గొన్నారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి



మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లా పోలీస్ శాఖ తరపున ఐదు డిడి ఆ ర్ ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.రాబోయే భారీ వర్షాల దృష్ట్యా డిడి ఆర్ ఎఫ్ ,అగ్నిమాపక శాఖ,6 వ బెటాలియన్ టిజీఎస్ పి అధికారులతో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 5 డీడిఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు.ఇందులో భాగంగానే గురువారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు మరియు 6 వ బెటాలియన్ టీజీఎస్పి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ముఖ్యంగా గోదావరి నది వరదలు సంభవించినప్పుడు నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రాంత ప్రజలను సంరక్షించడానికి ఈ బృందాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్,లైఫ్ బాయ్ రింగ్స్,బోట్ పెడల్స్,రోప్స్ మరియు ఇతర సామాగ్రి మొత్తాన్ని ఈ బృందాలకు సమకూర్చడం జరిగిందన్నారు.జిల్లాలో ఏ ప్రాంతంలో ఎలాంటి విపత్తు ఎదురైనా అక్కడి బాధితులను సంరక్షించేందుకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.రాబోయే భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంత ప్రజలు కూడా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విపత్కర సమయాల్లో డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,జిల్లా అగ్నిమాపక శాఖాధికారి క్రాంతి కుమార్,6 వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్,ఆపరేషన్స్ ఆర్ఐ రవి

# నేనున్నా అంటు కే.కే.ఆర్



శ్రీకాకుళంజిల్లా//ఆమదాలవలస ప్రజాప్రతినిధి:సరుబుజ్జి మండలంలో చిన్న కాగితపెల్లి, మొతలాబు పేట, రసూల్ పేట, బుడ్డీవలస రెవెన్యూ గ్రామాలకు చెందిన వందల ఎకరాలు గత 17 ఏళ్లగా వర్షం వస్తే అతివ్రష్టి, లేకుంటే అనావస్రష్టి తో రైతన్నాలు ఇబ్బంది పడుతున్నారు. వీరు చిన్నా, సన్నకారు, కౌలు రైతులు అయనందున వీరు గోడు నాయకులకు చేరావేసే నాథుడే లేని పరిస్థితి. అయితే ఇప్పుడు కాలం మారింది, పైన నాయకుడు నడిచే బాటలోనే క్రింది కార్యకర్తలు నడుస్తున్నారనటానికి చక్కని ఉదాహరణ చిన్నకాగితపెల్లి పంచాయతీ టీడీపీ నాయుకులు కూటికుప్పల కోటేశ్వరరావు. గత కొన్నేళ్లుగా రైతుల పడుతున్న ఇబ్బందులు గూర్చి స్థానిక ఎమ్.ఎల్.ఏ. కూన రవికుమార్ ను సంప్రంధించి తక్షణ చర్యల నిమిత్తం అచ్చన్న చెరువు నుండి బొబ్బిలి వాణి సబ్ కెనాల్ కు నీరు వలిపేందుకు సొంత ఖర్చులుతో నీటి కుండలను ఏర్పాటు చేసారు. మా నాయకులకు సంప్రదించమని, రానున్న ఉగాదికల్లా తెరిచి మూసుకొనే వేసులబాటు గల మర తలుపుల తో శాశ్వతంగా రైతన్న గుండిల్లో నిలిచిపోయే విదంగా కల్వర్ట్ నిర్మిస్తామని కూటికుప్పల కోటేశ్వరరావు అన్నారు. ఈ నీటి కుండల ఏర్పాటు వలన అచ్చన్న చెరువు లోపల ఉన్న వ్యవసాయ భూమి ముంపుకు గురి అవ్వదని, క్రింది వున్న వ్యవసాయ భూమికి నీటి కొరత ఉండదని కోటేశ్వరరావు నిర్ణయం చరిత్రాత్మక మైనదని స్థానిక చిన్నా, సన్నకారు మరియు కౌలు రైతులు హార్షం వ్యక్తపరిచారు

# భాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఏసిపి,మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్





మనప్రజాప్రతినిధి//ఖమ్మంజిల్లా: పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఏసిపి గా సత్యనారాయణ,ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో గా ఇన్స్పెక్టర్ చిట్టిబాబు భాధ్యతలు స్వీకరించారు.అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.

# పేద బిడ్డలకు న్యాయం

మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి నియోజకవర్గం :బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగ కాలనీ నందు గల బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులు కలుషిత ఆహారం తిని తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానిక ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం వారిని తరలించిన నేపథ్యంలో ఆసుపత్రి వద్దకు చేరుకుని వారిని పరామర్శించి ఘటనకు గల కారణాలను తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పేద విద్యార్థుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని మెరుగైన వైద్యం అందించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీముల్లా, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు, చరణ్, సారధి తదితరులు పాల్గొన్నారు.





# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 03: జూన్ 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన సమావేశంలో సంఘ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉన్నదని ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్ఛిన్నం చేసే చర్యలకు ప్రతిఘటన ఇచ్చేందుకు బిజెపి ప్రభుత్వం కోరుకుంటున్నదని కార్మిక వర్గ సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని పారిశ్రామిక సంబంధాల కోడ్ ద్వారా ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ను చట్టబద్ధం చేసిందని రెగ్యులర్ ఉద్యోగాలు ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చి పెట్టిందని ఈ లేబర్ కోడ్లు ట్రేడ్ యూనియన్లను ఉద్యోగుల కార్మిక సంఘాల ఐక్యతా శక్తిని బలహీనపరుస్తుందని వారు అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను మరల పునరుద్ధరించడం కోసం బిజెపి తీవ్రమైన ప్రయత్నాలు జరుపుతుందని, నూతన మార్కెట్ విధానాన్ని తీసుకొచ్చి రైతాంగానికి నష్టం చేసే విధంగా సోమనాథ్ కమిటీ సిఫారసులను పక్కనపెట్టి అమలు చేయడం కోసం ప్రయత్నం జరుపుతుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. కేంద్ర బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రకటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో టి యు సి ఐ జిల్లా కోశాధికారి ఆమర్లపూడి శరత్, ఏ ఐ టి యుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామక్రిష్ణ, సి ఐ టి యు జిల్లా నాయకులు కోలికపోగు సర్వేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంటా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు పాండు, శ్రీను, సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యోబు, రాజబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యం తక్షణమే అందించాలి

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 03:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని (తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం)సత్తుపల్లి యూనిట్ విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ తీర్మాన వివరాలను ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి.చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి,బద్రుద్దీన్ గురువారం సత్తుపల్లిలో జరిగి సమావేశంలో తెలియచేసారు.దశాబ్ద కాలంగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని ఈ ధోరణి సరికాదన్నారు.అందరికీ ఆమోదయోగ్యమైన నగదు రహిత వైద్య చికిత్సా విధానాన్ని అమలు చేస్తూ పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు వారు వివరించారు.



# రోడ్డుకి అనుమతులు వచ్చిన పట్టించుకోని అధికారులు

జులై 3 (మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) : సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో వర్షం పడితే గుంతలో నీరు నిలుస్తుంది ప్రభుత్వ అధికారులు సందర్శించి గ్రామ ప్రజలకు న్యాయం చేయగలరు గత సంవత్సరం సిసి రోడ్డు శాంక్షన్ అయిన ఇప్పటివరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదు ఈ యొక్క సీసీ రోడ్డు సూరారం నుండి తంగడపల్లి గ్రామం కు వెళ్లే దారి రైతులకు ఉపయోగపడుతుంది అంతేకాకుండా అంగన్వాడి స్కూల్ పిల్లలు వర్షం పడితే ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ రోడ్డున వచ్చిపోయే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న తూచున్నట్లు వివరిస్తున్న కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదు అదే విధంగా గ్రామంలో గల ప్రజా ప్రతినిధులు ఈ రోడ్డును మరమ్మతులు చేయడానికి ఎలాంటి అధికారులను కలవడం లేదు సిసి రోడ్డుకు అంచనా సుమారు రెండు కోట్లపైనే ఉన్న ఈ యొక్క రోడ్డును ప్రభుత్వ అధికారులు సందర్శించి మా గ్రామ ప్రజలకు రుణపడి రైతులకు అంగనవాడి పిల్లలకు న్యాయం చేయగలరని గ్రామస్తులు కోరుతున్నారు



# పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై ,03 :రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం, గాలిపెల్లి గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్ తండ్రి పరిశయ్య వయసు 40 సం.లు అను వ్యక్తి గతంలో పెళ్లి అయి విడాకులు అయినవి, గత 13 సంవత్సరాలుగా అతను చీర్ల వంచ గ్రామంలో తన అక్క అయిన రాజవ్వ వద్ద ఉంటున్నాడు , అతనికి కళ్ళు సరిగ్గా కనిపించవు మరియు ఒంటరితనంతో ఏ పని చేయకుండా ఉంటున్నాడు గత రెండు రోజుల క్రితం తన సొంత గ్రామం అయిన గాలిపెల్లికి తన అన్న ఆయన ఫిర్యాదు దండు ఎల్లయ్య వద్దకు వచ్చినాడు. తేదీ02.07.2025 రోజున రాత్రి అందరూ నిద్రించిన తర్వాత జీవితం మీద విరక్తి చెంది పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినాడు ఈ విషయం గురించి మృతుడి అన్న అయినా దండు ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేయుచున్నామని ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు

# జ్యువెలరీ షాప్ ఓపెన్ చేసినా ఎస్సై చలిగంటి నరేష్

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి: గరిడేపల్లి మండల కేంద్రమైనలో గురువారం బంగారం దుకాణం ప్రారంభోత్సవం ఎస్సై చలిగంటి నరేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపుర అంజన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ ప్రారంభోత్సవం చేశారు.గరిడేపల్లి లో నూతనంగా బంగారం షాపు ఎమ్మెస్ లిఖిత జ్యువెలరీను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోప్రైటర్ మీసాల సైదులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురమా అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్, గుండు గురవయ్య, అభివృద్ధి గూడెం మాజీ సర్పంచ్ కాశయ్య, రామ్ సైదులు, బండ వెంకట నర్సిరెడ్డి, పాస్టర్ సుధాకర్ దేవదానం తదితరులు పాల్గొన్నారు



# మల్లూరు సతీమణి ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లా నేత.!

వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ జులై 03 :వేంసూరు,జూలై03,మన ప్రజాప్రతినిధి న్యూస్: ఖమ్మంజిల్లా వేంసూరు మండలానికి చెందిన సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా మే 19 న సర్జరీ చేసిన విషయం పాఠకులకు విదితమే.అట్టి విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎమ్మార్పీఎస్,ఏమ్.ఎస్.పి. సీనియర్ నాయకులు కలపాల ఏసు,వేంసూరు మండల ఇంచార్జ్ వెంకటేశ్వరరావు లు గురువారం మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గల మల్లూరు నివాస గృహాకు వెళ్ళారు.ప్రమాదం జరిగిన వివరాలు తెలుసుకున్నారు. త్వరలోనే కోలుకుంటారు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో: సీపీఎం గ్రామ కార్యదర్శి,మండల కమిటి సభ్యులు డంకర శ్రీను,శివకుమారి,కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు ప్రైవేట్ స్కూల్స్ లో,,,

### -సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు
### -డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివరాజ్

మనప్రజాప్రతినిధి //వేంద్చల్ కాప్రా:డి ఆర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కమాన్ వద్ద 90 లక్షల రూపాయల నిధులతో వర్షపు వరద నీటి పనులకు స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి గారితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా



ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా నెరవేరుస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి డిఈ బాలకృష్ణ ,ఏఈ కీర్తి,మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి , మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ టూర్ ప్యాకేజీ బస్సును ప్రారంభించిన

# సిరిసిల్ల డిపో మేనేజర్

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై, 03 : ఈరోజు సిరిసిల్ల డిపో నుండి స్పెషల్ టూర్ ప్యాకేజీ లో భాగంగా మూడవ బస్సును ప్రారంభించిన డిపో మేనేజర్ ఏ ప్రకాష్ రావు మాట్లాడుతూ ఇంత కు ముందు వెళ్లినటువంటి టూర్ ప్యాకేజీ బస్సులో ప్రయాణించినటువంటి ప్రయాణికులు చెప్పినటువంటి విజ్ఞప్తులు ఏమనగా చిలుకూరు బాలాజీ. భద్రాచలం. పంచరామాలు ఇలాంటి సందర్శనలు మునుముందు




ప్రయాణికుల సౌకర్యార్థం కల్పించాలని వారు కోరారు. డిపో మేనేజర్ గారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ వర్జిలాల్. టిఐ3 బాపురెడ్డి. టిటిపి చైర్మన్ రామ్ రెడ్డి నాయక్. ఉద్యోగులు పాల్గొన్నారు

# అక్రమ రేషన్ బియ్యందందా...

## పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

### -రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు జిల్లా ఎస్పీ
### -ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టివేత
### -అక్రమంగా నిల్వ ఉంచిన 60 క్వింటాళ్లు పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.
### -టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్..



మనప్రజాప్రతినిధి// ఎల్లారెడ్డిపేట :జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈరోజు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామంలో బినవేని దేవయ్య తండ్రి ఎల్లయ్య, వయసు 70,అనే వ్యక్తి వివిధ ప్రాంతాల్లో తక్కువ ధరకు రేషన్ బియ్యం సేకరించి ఎక్కువ ధరకు అమ్మడానికి నిల్వ ఉంచడన్న సమాచారం మేరకు ఈరోజు జిల్లా టాస్కోర్స్ సిబ్బంది, ఎల్లారెడ్డిపేట పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడి చేసి 60 క్వింటాళ్లు స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం దేవయ్య ను అక్రమంగా నిల్వ ఉంచిన 60 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో అప్పజెప్పడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తూ పేద ప్రజలకు అందకుండా పక్కదారి పట్టిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిరంతరం నిఘా పెడుతూ స్పెషల్ డ్రైవ్ లు చేస్తూ విస్తృత స్థాయిలో దాడులు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ దాడులలో టాస్కోర్స్ సిబ్బంది రాజేష్,తిరుపతి,శ్రీనివాస్ ,శివ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ



### -తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెలుతున్న రేవంత్ రెడ్డి
### -పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఎంపీ చామల.

మనప్రజాప్రతి//జనగామ:జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలో స్థానిక కళ్యాణి గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి, రావడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, కలెక్టర్ హైమావతి,చేతుల మీదుగా ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగినదని రేపటినుండి లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని, బేస్మెంట్లు కట్టుకోవాలని మూడు నెలల్లోపు ఇల్లు తయారుచేసుకొని కార్తీకమాసంలో గృహప్రవేశాలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల, పనులు సకాలంలో పూర్తి చేసుకుంటే బిల్లులు త్వరగా వస్తాయని అధికారులు కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పేదవారికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని డబుల్ బెడ్ రూమ్ ఇల్లులని చెప్పి ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని అలాగే రైతు భరోసా కూడా రైతులకు ఖాతాలో జమ అయ్యాయని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అన్ని గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు ఎంపీ చామల,మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసిందని రైతులకు రైతు భరోసా,పేదవారికి ఇందిరమ్మ ఇల్లులు,మహిళలకు ఉచిత బస్సు, ఇలా అన్ని రకాలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులు వణికి పోతున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,ఎంపీడీవో, ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గంగారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన ఐద్వా

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి న్యూస్ జులై 03 :అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఐద్వా జిల్లా బృందానికి పలు సమస్యలు వారి దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 40 వేల జనాభా పరిధిలో ఉన్నది. దీనిని 50 పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలన్నారు. మహిళ కోసం ప్రత్యేక గైనకాలస్టును వెంటనే నియమించాలన్నారు. మహిళలు డెలివరీ సమయంలో వచ్చే సందర్భంలో ఇతర ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. గ్రామాల పేద మహిళల కు అందుబాటులో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ ఆఫీసర్, ఆఫ్ లైన్, ఆన్లైన్ డేటా ఎంట్రీ ఆపరేటర్, స్వీపర్, ఎల్ డి సి, యు డి సి, పోస్టులు ఖాళీగా ఉన్నాయి వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు. ఆసుపత్రి స్టాఫ్స్ కు విశ్రాంతి గదులు నిర్మించాలన్నారు. ప్రస్తుతం మీటింగ్ హాల్ నిర్మాణంలో ఆగిపోయి రెండు సంవత్సరాలు అవుతున్న దానిని సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఆసుపత్రి సిబ్బందికి క్వార్టర్స్ నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు శీలం కరుణ, తన్నీరు కృష్ణవేణి, జాజిరి జ్యోతి, చెరుకు కుమారి, మిట్టపల్లి నాగమణి, రజని తదితరులు పాల్గొన్నారు.





# ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్

మనప్రజాప్రతినిధి//హైదరాబాద్: హైదరాబాద్ ధర్నా చౌక్ వేదికగా జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ %ఆ% ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ తరఫున జరిగిన ధర్నాలో సిద్దిపేట జిల్లా నుండి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జరుగుతున్నటువంటి అన్యాయం గురించి అలాగే కనీస వేతనం గురించి అలాగే ప్రతి నెల వేతనాలు చెల్లించాలని మరియు ఉద్యోగాల నుంచి తొలగించిన ఔట్సోర్సింగ్ సిబ్బందిని తిరిగి వారి






విధుల్లోకి తీసుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2 వఇవ్వాలని ప్రభుత్వాన్ని ఈ ధర్నా చౌక్ వేదికగా డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ ఉపాధ్యక్షుడు పొన్నమల్ల యాదగిరి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజమల్లు, జిల్లా కోశాధికారి చెట్లపల్లి రాజేష్, డివిజన్ అధ్యక్షులు పోతుల నర్సింలు మరియు సభ్యులు గుండాల సాయి బాబా, కైరంకొండ బిక్షపతి తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పాలకవీడు మండలంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

పాలకవీడు//మనప్రజాప్రతినిధి: పాలకీడు మండలం కేంద్రంలోని పాలకీడు గ్రామం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి ఇంజమూరిమల్లయ్య మాదిగ కో. ఇంచార్జి. పోతుగంటి మధు మాదిగ జూలై 7న జరగబోయే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలకు ఎమ్మార్పీఎస్ అన్ని నూతన కమిటీని మండల కేంద్రంలో



పూర్తిచేయాలని నిర్ణయించారు. ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మీసాల విజయ్ మాదిగ. ఉపాధ్యక్షుడిగా జిల్లా నాగేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మీసాల బాలయ్య మాదిగ, కార్యదర్శి. మాతంగి జానయ్య . మాదిగ, అధికార ప్రతినిధిగా కొత్తపల్లి సంతోష్ మాదిగ ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా. మాతంగి శాంతయ్య మాదిగ, మీసాల వెంకటయ్య, కొత్తపల్లి సామేలు మాదిగ, మాతంగి సోమయ్య మాదిగ, యేసు రత్నం మాదిగ, ఒంటెపాక చంద్రయ్య మాదిగ పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవం

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా శ్రీ గోవిందంబ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంగా స్నానానికి వెళ్లి,





వచ్చారు అనంతరం శ్రీ గోవిందంబ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం అష్ట దిగ్బంధన,చేశారు అనంతరం. మహా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... బ్రహ్మంగారి గుడి వంద సంవత్సరాల చరిత్ర కలిగిన, పురాతనమైన గుడి అని అన్నారు. ఆనాటి నుండి నేటి వరకు బ్రహ్మంగారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించేవారు అని అన్నారు. బ్రహ్మంగారి కళ్యాణం జరిపిస్తే వర్షాలు పడేవి అని, వర్షాలు పడితే, పంటలు పండేవి అని అన్నారు. పంటలు పండితే ప్రజలు బతికేవారని అని అన్నారు. ప్రజల ఆరోగ్యం కొరకు ప్రతి సంవత్సరం కళ్యాణం జరుపేవారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలోజు చంద్రం, ఉపాధ్యక్షులు మెర్గోజు బాలు, పోలోజు బ్రహ్మయ్య, పోలోజు ఆనందం,చుట్టుపక్కల గ్రామాల విశ్వబ్రాహ్మణులు,గ్రామ ప్రజాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేద్దాం

మనప్రజాప్రతినిధి //మేడ్చల్ జవహర్ నగర్ :జూలై 4 న ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా నగరంలోని లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన గ్రామ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్





పిలుపునిచ్చారు. గురువారం బాలాజీ నగర్ లో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్త, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కోటేష్ గౌడ్ లతో కలిసి మాట్లాడుతూ.... దేశంలోనే మొట్టమొదటిసారిగా గ్రామస్థాయి అధ్యక్షులతో జాతీయ పార్టీ అధ్యక్షుడు మాట్లాడడం మొదటి సారి అని ఈ దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయికుమార్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద, బల్లి శ్రీనివాస్, బింగి సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింత విజయ, సేవాదళ్ అధ్యక్షులు శంకర్, నాయకులు సుగుణ, బొబ్బిలి మంజుల ,రమేష్ చారి, రాజు యాదవ్, భాస్కర్, సాయికృష్ణ, యాకాచారి, విజయ్, అహమ్మద్, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

మనప్రజాప్రతినిధి //జనగామ: జనగామ నియోజకవర్గ చేర్యాల పట్టణ కేంద్రంలో సిపిఎం నాయకులను, చేర్యాల పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టుకు సంబంధించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ మావో మాట్లాడుతూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంటు ఎన్నికలలో చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తానని వాగ్దానం చేసి చేర్యాల ప్రాంత మరియు,మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట మండలాల ఓట్లతో గెలిచి





## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో

పదిహేను నెలలు అవుతున్నా,ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష ఐనా. రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరిచిపోయాడని ఈరోజు చేర్యాల ప్రాంతానికి అభివృద్ధి కార్యక్రమాల పేరు మీద చేర్యాల కు వస్తున్న సందర్భంగా సిపిఎం పార్టీ గా ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి కి రెవెన్యూ డివిజన్ అంశాన్నిగుర్తు చేసినందుకు సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,కి తగదని, అరెస్టు చేసినంత మాత్రాన రెవెన్యూ డివిజన్ సాధన ను ఆపలేరని ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్ ప్రకటించి ఈ ప్రాంత ప్రజల మనోభావాలను చర్చించి ఈ ప్రాంత ప్రజలకు కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజలను మేధావులను, ప్రగతిశీల వాదులను, రెవెన్యూ డివిజన్ కోరుకునే ఇతర రాజకీయ పార్టీలన్నీ కలుపుకొని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ పోరాటానికి పూర్తిస్థాయిలో చేర్యాల, కొమరవెల్లి, మద్దూరు, దూల్మిట మండలాల ప్రజలు మేధావులు, ప్రగతిశీల వాదులు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు మద్దతునిచ్చి ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు,అరెస్టు అయిన వారిలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, సిపిఎం చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, సిపిఎం నాయకులు బోయిని మల్లేశం ,ముస్త్యాల ప్రభాకర్, గొర్రె శ్రీనివాస్, మంచాల నారాయణ, తుప్పతిరాజు, పాక శ్రీనివాస్, గుండ్ల రవీందర్, పండుగ యాదగిరి, తదితరులు, ఉన్నారు.

# దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతిని జయప్రదం చేయండి

నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:జులై 4వ తారీఖున దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ హుజూర్నగర్ డివిజన్ కార్యదర్శి వాసపల్లయ్య అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఒరిగిన తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య. కొమురయ్య చేసిన ఆత్మ బలిదానంతో తెలంగాణ పోరాటంలో శ్రీకారం చుట్టి నిజాం నవాబు తరిమికొట్టిన చైతన్యాన్ని చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ సంఘం జిల్లా నాయకులు అంబటి బిక్షం పాల్గొన్నారు.



# కలెక్టర్ ని కలిసిన ఎమ్మెల్యే





మనప్రజాప్రతినిధి //మేడ్చల్ మల్కాజ్గిరి :ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుంచి కాపాడండి, ప్రభుత్వ భూములను పరిరక్షించండి, ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా భూములు కేటాయించండి: మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి గారిని అంతాయిపల్లి లోని కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల, ప్రభుత్వభూముల పరిరక్షణ, మరియు ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులు వంటి పలు విషయాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి కార్పొరేటర్లు, సంబంధిత కాలనీ, బస్తీ వాసులు నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అన్నికబ్జాలకుగురవుతున్నాయని కబ్జా కోరల నుంచి కాపాడి ప్రజా ఉపయోగపడే విధంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లు, లైబ్రరీలు, నవోదయ స్కూల్, డిగ్రీ కాలేజ్ , సబ్ స్టేషన్ల లకు భూములుకేటాయించాలనిఎన్నో ఏళ్లుగా ఉన్న యు ఎల్ సి (అర్బన్ సీలింగల్యాండ్) సమస్యలను పరిష్కరించాలని,భూధాన్ ల్యాండ్ ను.ప్రజలకుఅవసరమయ్యే విధంగా ఆట స్థలం, స్టేడియం స్థలాలకు గాని ఉపయోగించాలని,అల్వాల్ జొన్న బండ ప్రాంతంలో సర్వేనెంబర్ 22 , 23లో ప్రజల కొనుక్కున్న ఫ్లాట్లను కబ్జా చేసి ప్రైవేటు వ్యక్తులు రాక్ ల్యాండ్ ఎవెన్యూ అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని,మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని సహకరించడం లేదని కలెక్టర్ గారికి స్పష్టంగా చెప్పడం జరిగిందని తెలిపారు.అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు, లైబ్రరీలకు 15వ ఫైనాన్స్ కమిషన్ ప్రకారం నిధులు కేటాయించి ఉన్న ప్రభుత్వ భూములు ఇప్పటివరకు కేటాయించలేదని,కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలు ,పార్కు స్థలాలు అన్యక్రాంతం అవుతున్నాయని ఉదాహరణకు సర్వేనెంబర్ 844 హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ల మధ్య సరిహద్దులు సూచించకపోవడంతో దాదాపు 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురి అవుతున్నాయని అలాంటి స్థలంలో నవోదయ స్కూల్లో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని , ఎ.డి. సర్వే చేయించాలని.ఇంతవరకు మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కేటాయించలేదని,ఎక్కడ బ్లూ షీట్లు ఉంటే అక్కడ కబ్జాలకు ప్రభుత్వ స్థలం గురి అవుతుందని దాని నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాల్సి వస్తుందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కబ్జాకోర్లకు వెన్నుదన్నుగా నిలవద్దని సూచించారు.మచ్చ బొల్లారం హిందూ స్మశాన వాటికలు అన్యాక్రాతం కాకుండా చూడాలని అక్కడ ఏర్పాటు చేసిన గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ఎత్తివేయాలని,ముస్లిం, క్రిస్టియన్లకు స్మశాన వాటికల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని తెలిపారు.మధుర నగర్, మల్లికార్జున్ నగర్లలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న యు ఎల్ సి ల్యాండ్ సమస్యను పరిష్కరించాలని అదేవిధంగా జీవో 118 ప్రకారం రెగ్యులరైజ్ చేయాలని,మౌలాలి ప్రాంతంలో వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్స్ జరిగేలా కృషి చేయాలని.సర్వేనెంబర్ 223 అంతయ్య కాలనీ కమ్యూనిటీ హాల్ స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించాలని, ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని.అల్వాల్ లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ నెలకొల్పాలని.సర్వేనెంబర్ 27 కౌకూర్ తెట్లాకుంట కుంట చెరువు కబ్జా గురి కాకుండా పరిరక్షించాలని.మచ్చ బొల్లారం సర్వేనెంబర్ 91 లో ఒక ఎకరం 10 గుంటల దేవాదాయ శాఖ స్థలంలో శ్రీ బాలాజీ రాధాకృష్ణ దేవాలయం (మఠం) స్థలంను లీజ్ కు ఇవ్వకుండా కళ్యాణ మండపం నిర్మించాలని.మన ఊరు మనబడి కార్యక్రమాలకు అభివృద్ధి పరచాలని అంగన్వాడి సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని.పై విషయాలను ఎమ్మెల్యే వినతి పత్రాలను అందజేస్తూ కలెక్టర్ గారికి సవివరంగా వివరించారు. అందుకుగాను కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాము యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, శోభన్ బాబు, ఉస్మాన్, నేమూరి శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, రమేష్, శ్రీనివాస్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, వంశీ, బాలకృష్ణ, మోసిన్, లక్ష్మణ్ యాదవ్, పవన్, ఉష, మారుతి ప్రసాద్, ప్రశాంత్ రెడ్డి, అరుణ్ కుమార్, లియోనార్డ్, వివిధ కాలనీ ,బస్తీ వాసులు, కుల సంఘాల నాయకులు, మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి




మనప్రజాప్రతినిది//చేగుంట జులై 03 :చేగుంట మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడి ని నియమించాలని, నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులందరికీ న్యాయం చేయాలని, పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్ సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షురాలు రేఖ,మండల ఉపాధ్యక్షులు మధునాల శ్రీనివాస్,సంగీత, అమరేశ్వరి, మండల కమిటీ సభ్యులు,రాధా, సరస్వతి, సునీత, మంజులత, సంధ్యారాణి, వీణ, సలీం, బంగారయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వరద ఉధృతి అంచనాలను సమర్ధవంతంగా అందించాలి



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా :జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మున్నేరు నది ఖమ్మం నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి. సిద్ధం 3 నెలల పాటు నీటి వనరుల రిపోర్టింగ్ షెడ్యూల్ తయారు చేయాలి విపత్తుల సన్నద్ధతపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఖమ్మం వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెడ్తారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్ధం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# సీజనల్ వ్యాధులపై అవగాహన

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర :మేడ్చల్ జిల్లా కీసర మండలం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక సూచనల లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని కీసర దాయరలో కాలనీ లో ప్రజలకు డెంగ్యూ మరియు మలేరియా సీజనల్ వ్యాధులు రాకుండా అవగాహన,వన మహోత్సవంలో భాగంగా 15 వ వార్డ్ లో మున్సిపల్ కమిషనర్ ఎన.వెంకట్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది 230 మొక్కలు నాటడం జరిగింది.ఇంటింటికీ పొడి మరియు తడి వ్యర్థాల వేరు చేయడం పై అవగాహన, వీధి మరియు పెంపుడు కుక్కలపై ఏబిసి ప్రచారం రోజువారి కార్యక్రమాలతో పాటుగా వాణిజ్య లైసెన్స్ లు భువన్ సర్వే,పబ్లిక్ టాయిలెట్ సందర్శన మరియు భూగర్భ మురికి కాలువ లో చెత్త తొలగింపు, రోడ్డుకు ఇరుపక్కలో ఉన్న చెత్తను మరియు పొదలు తొలగింపు చేయడం జరిగింది.మెయిన్ రోడ్డు లో గుంతలు ఎక్కువగా ఉన్న చోట సీసీ /మొరం తో గుంతలు పూడ్చడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన మరియు భువన్ సర్వే యాప్ లో ఆస్తులు నమోదు పరిశీలన మరియు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 100 రోజుల కార్యక్రమాలు దిగువ జాబితాలో మీకు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన.వెంకట్ రెడ్డి,డి ఈ.ఈ ఎస్.బాల మురళి,మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేష్ ,సానిటరీ ఇన్స్ పెక్టర్ కె.ప్రభు , వార్డ్ ఆఫీసర్స్ ,స్నేహ సంఘల మహిళలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నాచారం నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :మేడ్చల్ ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం 70 లక్షల రూపాయల నిధులతో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ గారితో కలిసి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల కు సావర్కర్ నగర్ రోడ్ నెంబర్ 3,ఎరుకల బస్తి శ్రీరామ్నగర్ ,శ్రీనగర్ కాలనీ పార్కు ల్లో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

